ప్రజావాణి వినతులను
సత్వరమే పరిష్కరించాలి

కలెక్టరేట్‌లో ప్రజావాణిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 2: ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 72 వినతులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినతులను వెంటనే పరిష్కరించాలని, చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కీసర: కీసరలో కబ్జాకు గురైన శ్రీ ప్రసన్నంజనేయస్వామి గ్రామకంఠం భూమిని తిరిగి ఆలయానికి అప్పగించాలంటూ కీసరకు చెందిన జూపల్లి అశోక్ జిల్లా కలక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేస్తాం

3వ వార్డులో అభివృద్ధి పనులను పారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్2: ప్రతి వార్డులో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ 3వ వార్డు రామలింగేశ్వర కాలనీలో రూ. 15 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సోమవారం చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ కళావతి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 2: గ్రామాల్లో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఎదులాబాద్‌లో సోమవారం ఆమె పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి దీపాలు వెలగటం లేదని చెప్పటంలో వెంటనే 50 విద్యుత్ దీపాలను వేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమార్, మున్సిపల్ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి

ఘట్‌కేసర్‌లో జరిగిన దీక్షలో పాల్గొని మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి

- బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం నిరాహార దీక్ష
- పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్
- మంత్రులకు విన్నవించినా స్పందన కరువు
- ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిక

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 2: ప్రజా సంక్షేమం పట్టని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల కేంద్రంలో నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం రెండో రోజుకు చేరుకున్నాయి. దీక్షలో పాల్గొని వైస్ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ ఘట్‌కేసర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న రైల్వే బ్రిడ్జి పనుల బిల్లులు రాక పనులు నిలిచిపోవటంతో పలుమార్లు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మంత్రులకు విన్నవించుకున్నా కనీస స్పందన లేదని విమర్శించారు. బ్రిడ్జి పనులు నిలిచిపోవటంతో బాలాజీనగర్, ఇడబ్ల్యూఎస్ కాలనీ,కొండాపూర్ తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పా రు. దవాఖానకు సకాలంలో చేరుకోలేక మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయన్నారు. బ్రిడ్జి నిర్మాణం కారణంగా బస్సులు పట్టణంలోకి రాకపోవటంతో ప్రజలు నానా యాతనలు పడుతున్నట్లు చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా వివరించినా స్పందించటం లేదనే రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. ఇకనైన ప్రభుత్వం స్పందించకపోతే నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రోజు దీక్షలో బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు బేతాళ నర్సింగ్‌రావు, షేక్ జహంగీర్, బండారి ఆంజనేయులు గౌడ్, నాయకులు పల్లె విజయ్ గౌడ్, బొక్క విష్ణు వర్ధన్ రెడ్డిలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మండల రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, నాయకులు చిన్న శ్రీనివాస్ గౌడ్, మురళి గౌడ్, నాగేష్, సిరాజ్, నజీర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అకుంఠిత దీక్ష వైద్య వృత్తికి ఎంతో అవసరం

కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు, పీజీ ప్రొఫెసర్లు, విద్యార్థులు తదితరులు

ఉప్పల్, డిసెంబర్ 2 : నిరంతరం శ్రమ, అకుంఠిత దీక్ష వైద్య వృత్తికి ఎంతో అవసరమని ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు పేర్కొన్నారు. రామాంతపూర్‌లోని జెఎస్‌పీఎస్ ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలలో ఇరువై ఏడో బ్యాచ్ పీజీ విద్యార్థులకు చేరిక సందర్భంగా కాలేజీ ఇండక్షన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎస్‌పీఎస్ హోమియోపతి వైద్య కళాశాల దేశంలోనే అత్యుత్తమ హోమియోపతి కాలేజీలో ఒకటిగా నిలిచిందని, ఈ మధ్య జరిగిన ర్యాకింగ్‌లో ఏ గ్రేడ్ సాధంచిదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమూర్తి, పీజీ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సత్యవతి, డాక్టర్ రజనీచందర్‌లతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగాన్ని సహించం

నేరేడ్‌మెట్, డిసెంబర్ 2: మాదకద్రవ్యాల వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని కుషాయిగూడ ఏసీపీ మహేశ్ అన్నారు. ఆదివారం రాత్రి నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న కైరో, అర్బన్ హౌస్ పార్టీ, 10 డి, హిరోజో రాత్రి సమయంలో పబ్బులను నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్‌తో కలిసి అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా మాదకద్రవ్యాల వినియోగంపై నిర్వాహకులను ఆరా తీశారు.

బోధనా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

మాట్లాడుతున్న జేఎన్‌టీయూహెచ్ సీఎస్‌ఈ హెచ్‌వోడీ డాక్టర్ సుప్రీతి

మేడ్చల్, డిసెంబరు 2: అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అధ్యాపకులు బోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జేఎన్‌టీయూహెచ్ సీఎస్‌ఈ విభాగాధిపతి డాక్టర్ సుప్రీతి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ ఆధ్వర్యంలో 'క్వాంటం కంప్యూటింగ్,ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లర్నింగ్' అనే అంశంపై నిర్వహించిన ఎఫ్‌డీపీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడారు. అ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ లోకనాథం, వైస్ ప్రిన్సిపాల్ పురుషోత్తమ్ ప్రసాద్, సమన్వయకర్త డాక్టర్ దిలీప్ రెడ్డి, డీన్ శ్రీనివాస్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోచారం మున్సిపాలిటీలో నేడు అర్బన్ డే

ఘట్‌కేసర్,డిసెంబర్2: పోచారం మున్సిపాలిటీలో మంగళవారం అర్బన్‌డే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చైరన్ కొండల్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ ప్రధాన రహదారి నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు కార్యాలయ సిబ్బంది,అధికారులు ర్యాలీ నిర్వహిస్తారని పేర్కొన్నారు. మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తారని తెలిపారు.అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు ఉంటాయని చైర్మన్ వివరించారు.ఈ కార్యక్రమాలకు కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

బాధితుడి కుటుంబానికి ఎల్‌ఓసీ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, డిసెంబర్ 2 : అనారోగ్య సమస్యలతో వినాయకనగర్ డివిజన్‌కు చెందిన ఓ బాధిత కుటుంబానికి సోమవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో రూ. 1లక్ష ఎల్ ఓసీ పత్రాలను ఎమ్మెల్యే మర్రి బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్, డివిజన్ కార్యదర్శి బాలకృష్ణ గుప్త తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు వెళ్లే స్వాములకు సౌకర్యాలు కల్పిస్తాం

రామాంతపూర్‌లో పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, డిసెంబర్ 2: శబరిమలకు వెళ్లే అయ్యప్ప స్వాములకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామాంతపూర్‌లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజకు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామి వారికి అభిషేకం నిర్వహించి పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సాయిజెన్‌శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహాసభల గోడపత్రాలు ఆవిష్కరణ

గోడపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు

మేడ్చల్,డిసెంబర్ 2 : సీపీఎం పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఎంపీ నరేశ్ పిలుపునిచ్చారు. మేడ్చల్ ఇండస్ట్రియల్ ఏరియాలో గోడపత్రాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈనెల 7,8వ తేదీల్లో పార్టీ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.జిల్లాలో ఉన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించడం జరుగుతుందన్నారు. మహాసభలో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కమిటీ సభ్యులు నర్సింగ్‌రావు, ప్రశాంత్, చంద్రశేఖర్, నర్సిం హ, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

ఉర్సులో పాల్గొన్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్

చర్లపల్లి, డిసెంబర్ 2: డివిజన్ పరిధిలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయనున్నట్లు చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిలుకానగర్‌లో హజరత్ బద్రుద్దీన్ అహ్మద్ కబూల్ మదర్, హజరత్ జిందాషా మాదర్ దర్గాలో ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉర్సు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, మహమూద్, అశోక్‌చారి, ఎండీ.షఫీ, ఎండీ.గౌస్, నర్సింగ్‌రావు, హమీద్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో పతకాల పంట

పతకాలు సాధించిన విద్యార్థులతో కరాటే మాస్టర్స్

మల్కాజిగిరి,డిసెంబర్ 2: మల్కాజిగిరి పరిధిలోని ఆనంద్‌బాగ్ టాలెంట్ హబ్ కరాటే ఇనిస్టిట్యూట్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పతకాల పంట పండించారు. కుమితి,కటా విభాగంలో కీర్తన బంగారు పతకంతో పాటు ఆల్‌కలర్ బెల్ట్ ఎబో 12ఇయర్స్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించింది. కుమితి విభాగంలో తనయ్ కాస్యం, కటా విభాగంలో రజతం, కుమితి విభాగంలో ఆశిక కాంస్యం, బెత్లం స్కూల్‌కు చెందిన అభిరామ్ కుమితి విభాగంలో బంగారు పతకం, కుమితి విభాగంలో వశిష్ట సిల్వర్ పతకాలు సాధించారు. ఈ విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కరాటే మాస్టర్ కుమారస్వామి అభినందించారు.

అస్తవ్యస్తంగా 'సబ్ రిజిస్ట్రార్' రోడ్డు

కీసర, డిసెంబర్ 2: కీసరలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఇంత వరకు ఈ రోడ్డు గురించి పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రోడ్డుపై ఏర్పడ్డ పెద్దపెద్ద గుంతలతో ఈ రోడ్డుపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. ఈ కార్యాలయానికి ప్రతినిత్యం చాలామంది కార్లలో, బైక్‌లపై వెళుతుంటారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా ఈ రోడ్డుపై సీసీ వేయాలని పలువురు కోరుతున్నారు.



గుంతలు పడ్డ కీసర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు

22న సంస్కృతి టౌన్‌షిప్ అసిసోయేషన్ ఎన్నికలు

ఘట్‌కేసర్,డిసెంబర్2: పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం తెలిపారు. మొత్తం 2080 ఓటర్లు కాగా 6న ఓటరు తుది జాబితాను విడుదల చేస్తామన్నారు. ఈనెల 5నుంచి 7వ వరకు నామినేషన్లు స్వీకరణ, 8న నామినేషన్ల ఉపసంహరణ,అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తారని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈనెల 22న ఏ28 బ్లాక్‌లో ఉదయం 8 నుంచి సాయంత్రం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. 4గంటల తరువాత ఓట్ల లెక్కింపు ఫలితాల ప్రకటన ఉంటుందని అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు.

గృహిణి ఆత్మహత్య

మల్కాజిగిరి,డిసెంబర్2: గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భూదేవినగర్‌కు చెందిన కీర్తి(23) సాఫ్ట్‌వేర్‌ఇంజినీర్. సాగ్రమాట్‌తో రెండు సంవత్సరాల క్రితం కీర్తికి వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య కొంతకాలంగా మనస్పర్థలు వచ్చాయి. ఆదివారం రాత్రి అత్తగారి ఇంట్లో కీర్తి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరిసుకొని ఆత్మహత్య చేసుకుంది. కీర్తి మృతిపట్ల ఆమె కుటుంబ సభ్యులు అనుమానాలు ఉన్నాయని సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు.

కార్పెంటర్ అదృశ్యం



బింద్రేశ్ విశ్వకర్మ(ఫైల్)

మేడ్చల్, డిసెంబరు 2: కార్పెంటర్ అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన బింద్రేశ్ విశ్వకర్మ (35)కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. దాదాపు ఆరేండ్ల క్రితం మేడ్చల్‌కు వలస వచ్చి, మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో నివాసం ఉంటున్నాడు. గతనెల 23న గౌడవెల్లి నుంచి మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతానికి వచ్చాడు. తిరిగి నివాస గృహానికి రాలేదు. దీంతో అతడి బంధువైన రవి విశ్వకర్మ సోమవారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

వరదనీటి కాలువ పనులు
సకాలంలో పూర్తి చేయాలి

బాలానగర్, డిసెంబర్ 2: వరదనీటి కాలువ పనులను సకాలంలో పూర్తి చేయాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో జరుగుతున్న వరదనీటి కాలువ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంనుంచి రాజుకాలనీ, సాయినగర్, వినాయక్‌నగర్ కాలనీల వర్షపునీరు పంచవటి అపార్ట్‌మెంట్ వద్ద నిలిచిపోయి కాలనీవాసుల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నందున వరదనీటి కాలువ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఆయా పనులలో జాప్యం ఏర్పడితే కాలనీవాసులు ఇబ్బందులు పడనున్న తరుణంలో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ సునీల్, రాములు, శివరెడ్డి, రత్నం, చంద్రశేఖర్‌గుప్త, నర్రా విజయేంద్రరెడ్డి, గౌతమ్ పాల్గొన్నారు.

దవాఖాన కోసం వక్ఫ్ స్థలం కేటాయించాలి

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

బడంగ్‌పేట, డిసెంబర్2: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంజూరు చేయించిన 30 పడకల దవాఖాన కోసం వక్ఫ్ స్థలం కేటాయించే విధంగా చొరవ తీసుకోవాలని బీఆర్‌ఎస్ జల్‌పల్లి మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫొద్దీన్ హమీద్ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. దర్గా కమాన్ దగ్గర వక్ఫ్ స్థలం కేటాయిస్తే అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. అధికారులతో చర్చించి స్థలం కేటాయించే విధంగా చొరవ తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కోఆప్షన్ సభ్యుడు సూరెడ్డి కృష్ణారెడ్డి, సయ్యద్ బదర్, బర్కత్ అలీ, ఆరీఫ్, అజీమ్, సలీమ్ తదితరులు ఉన్నారు.

చిన్నప్పటినుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలి

విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసిన హెచ్‌ఎం శ్రీనివాస్‌శర్మ

కందుకూరు, డిసెంబర్ 2 : విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉంటుందని మండల పరిధిలోని నేదునూరు, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శ్రీనివాస్ శర్మ అన్నారు. బంగారు తల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ప్రేరణ పేరుతో రేపటి భవిష్యత్ ఎలా ఉండాలి అనే అంశంపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నతనం నుంచే మంచి నడవడి నేర్చుకోవాలని కోరారు. భవిష్యత్‌లో భావి భారత పౌరులుగా ఎదగాలని కోరారు. విద్యార్థులు మంచి అలవాట్లను చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారు తల్లి ఫౌండేషన్ నిర్వాహకులు నీరజా, ఉపాధ్యాయులు వెంకటేశం, గ్లోరీ, శాంత కుమారి, కౌసల్య, కృష్ణ, కరుణాకర్, శ్రీవాణి, సురేశ్, ఎండీ బషీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానంతో రోగనిరోధక శక్తి పెంపు

ఆర్కేపురం, డిసెంబర్ 2 : రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్యానికి గురికారని, మరింత రోగ నిరోధక శక్తి పెరుగుతుందని షైన్ వేవ్ చారిటబుల్ సొసైటీ చైర్మన్ డా.ముస్తఫా అన్నారు. కార్తీక వనభోజనాలను పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 ఏళ్ల వరకు రక్త దానం చేయవ్చని తెలిపారు. ప్రతి మనిషి సగటున మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఉపయోగాలను తెలియజేశారు. రక్తదాతలను డా.ముస్తఫా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సమస్త ప్రతినిధి విజయ ఉన్నారు.

రవికుమార్‌కు డాక్టరేట్

న్యూఢిల్లీలో డాక్టరేట్ అందుకుంటున్న డైరెక్టర్ రవికుమార్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 2: ఘట్‌కేసర్ పట్టణంలోని మినర్వ గ్రామర్ హైస్కూల్ డైరెక్టర్‌కు స్టాన్‌ఫోర్డ్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ డాక్టరేట్‌ను అందించింది. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన మినర్వ గ్రామర్ హైస్కూల్ డైరెక్టర్ వేల్పుల రవికుమార్ తన పాఠశాలలో ఒంటరి తల్లిదండ్రులపిల్లలు, అనాథలకు ఉచిత విద్యను అందించటంతో పాటు అవసరమైన వారికి 50శాతం రాయితీలను అందించి మన్ననలను పొందుతున్నందున ఆయన సేవలను గుర్తించి న్యూఢిల్లీలో జరిగిన కాన్వొకేషన్‌లో స్టాన్‌ఫోర్డ్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ ద్వారా డాక్టరేట్ అందజేసింది. డాక్టరేట్‌తో మరింత బాధ్యత పెరిగిందని, పేదలందరినీ అక్కున చేర్చుకుని విద్యాబుద్ధులు చెప్పటమే లక్ష్యంగా పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

అయ్యప్ప సేవా సమితి ద్వారా నిత్యాన్నదానం

కీసర, డిసెంబర్ 2: అయ్యప్ప సేవా సమితి ద్వారా చీర్యాల్ మల్లన్న గుడి వద్ద నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సోమవారం కొంపల్లి మోహన్‌రెడ్డి కీసర మండల అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

హ్యాకథాన్ ద్వారా అద్భు త పరిష్కారాలు

మేడ్చల్, డిసెంబరు 2: హ్యాకథాన్ ద్వారా విద్యార్థులు వివిధ సమస్యలకు అద్భుత పరిష్కారాలు సూచిస్తున్నారని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి అన్నారు. కళాశాలలో టీ హబ్ భాగస్వామ్యంతో డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 24 గంటల హ్యాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాకథాన్‌లో పాల్గొనే విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలతో ఉన్నతమైన పరిష్కారాలను సూచిస్తున్నారని అన్నారు. ఈ హ్యాకథాన్‌లో 80 బృందాలు పాల్గొన్నాయని తెలిపారు. ఉత్తమ పరిష్కారానికి రూ.50వేల నగదు బహుమతి అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ శివ ప్రసాద్, కళాశాల డీన్ ఉదయ్ భాస్కర్, సమన్వయకర్తలు కేవీ రంగారావు, సురేంద్ర, జ్యోతి, సంఘవి తదితరులు పాల్గొన్నారు.



హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE CHEVELLA, R.R.DISTRICT AT: CHEVELLA
O.S.No. 58 of 2024

Between:
Maganti Vajranath ... **Plaintiff.**
Vs.
Chaluvadi Devender and others ... **Defendants**
To,
1. (D-2) - Mallarapu Srinivas Rao, S/o Sri M. Chainnasubbaiah, aged about 49 years, Occ: Employee, R/o 3-4-421/61, Lingampally, Narayanaguda, Hyderabad,
2. (D-3) - Tadikonda Subramanyam, S/o late T. Uma Maheswar Rao, aged about 57 years, Occ: Employee, R/o 6-8, Bhavani Nagar, Road No.7, Dilsukhnagar, Hyderabad.
3. (D-4) - Tadikonda Radha Krishna Murthy, S/o Sri T.Sambasiva Rao, aged about 55 years, Occ: Business, R/o. 24-131, Venkatapuram Colony, Lothukunta, Secunderabad.
4. (D-5) - Navula Ranga Krishna, S/o Sri N. Krishna Murthy Rao, aged about 41 years, Occ: Business, R/o 7-16-21/42, Sri Sriram Nagar, Giddalur, Prakasham District, A.P.
5. (D-6) - Abdul Jeelani, S/o late Abdul Kareem, aged about 68 years, Occ: Centring Works, R/o. H.No.27-102, Farooq Nagar, Ranga Reddy District, T.S.
6. (D-7) - Mohd. Abdul Raheem, S/o. Mohd. Abdul Jeelani, aged about 42 years, Occ: Centring Works, R/o. H.No.19-5-31/4/A, Kishanbagh, Nandi Musalaiguda, Hyderabad.
7. (D-8) - Mohd. Abdul Kareem, S/o Abdul Jeelani, aged about 35 years, Occ: Centring work, R/o. H.No. 27-128, Farooq Nagar, Ranga Reddy District, T.S.
8. (D-9) - Mohd. Abdul hakeem, S/o Abdul Jeelani, aged about 28 years, Occ: Centring work, R/o. H.No. 27-128, Farooq Nagar, Ranga Reddy District, T.S.
Defendants No.6 to 9 all are Rep. by their AGPA Holders, i.e., Defendants No.1 to 5 herein.
i) Chaluvadi Devender, S/o Sri Chaluvadi Narayana, aged about 56 years, Occ: Business, R/o G 6 & 7, Prathiba Apartments, Sebastian Road, Secunderabad.
ii) Mallarapu Srinivas Rao, S/o Sri M. Chainnasubbaiah, aged about 49 years, Occ: Employee, R/o 3-4-421/61, Lingampally, Narayanaguda, Hyderabad,
iii) Tadikonda Subramanyam, S/o late T. Uma Maheswar Rao, aged about 57 years, Occ: Employee, R/o 6-8, Bhavani Nagar, Road No.7, Dilsukhnagar, Hyderabad,
iv) Tadikonda Radha Krishna Murthy, S/o Sri T.Sambasiva Rao, aged about 55 years, Occ: Business, R/o. 24-131, Venkatapuram Colony, Lothukunta, Secunderabad.
v) Navula Ranga Krishna, S/o Sri N. Krishna Murthy Rao, aged about 41 years, Occ: Business, R/o 7-16-21/42, Sri Sriram Nagar, Giddalur, Prakasham District, A.P.
Sir,
Please take Summons that the above-named Plaintiff has instituted a civil suit against you and another for Declaration to declare the impugned Regd. AGPA dated **30-9-2008** bearing **document No.3737 of 2008** is null and void and Perpetual Injunction in respect of land bearing Sy.No.145 Adm. Ac.9-27 guntas situated at Himayath Nagar village, Moinabad Mandal, R.R.District. In the above suit you have arrayed as Defendant No.2 to 9. The above case is posted on **9-12-2024** for your appearance. Therefore make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at **10.30 A.M. on 9-12-2024.** Otherwise the matter will be decided in exparte.
(BY ORDER OF THE COURT)
K. Sanjeeva Reddy, Advocate
COUNSEL FOR PLAINTIFF
H.No.7-2-320/P, Padma Sri Hills, Bandlaguda Jagir Village, Bandlaguda Jagir Muncipal Corporation, R.R.Dist. Ph: 98495 23948